

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





మంగళవారం, ఏప్రిల్ 27, 2026 | పేజీలు : 4


## గద్వాల మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించిన ఎంపీ డీకే అరుణ

### మొక్కజొన్న రైతుల సమస్యలపై ఆగ్రహం



గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లాలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు ఎంపీ డీకే అరుణ గద్వాల మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు.మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్న ఆమె,ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై ప్రభుత్వానికి ముందుచూపు,అవగాహన లేవని విమర్శిస్తూ, రైతుల సంక్షేమంపై ప్రభుత్వం నిజంగా దృష్టి సారిస్తుందా అని

## అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి
రవాణాకు లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం
రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని
పర్యాటక సాంస్కృతిక అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



## వరి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మొత్తం 174 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిలో 83 ఐకేపీ కేంద్రాలు, 87 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాలు, 4 మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్నాయని చెప్పారు.

## జిల్లా ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

నారాయణ పేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ జిల్లా అసుప్రతి/ మెడికల్ కళాశాలను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రిసెప్షన్ వద్దకు వెల్లి రోజుకు ఎంత మంది ఔట్ పేషంట్స్ వస్తారని అడిగి తెలుసుకున్నారు.



# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కొల్లాపూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న పంటను తరలించేందుకు లారీల కొరత ఉందని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి జూపల్లి. మార్క్‌ఫెడ్ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. మొక్కజొన్న కొనుగోలు చేసిన వెంటనే రవాణా జరిగేలా చూడాలని లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.రైతులు తమ పంటను నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్దకొత్తపల్లిలో కేంద్రం ఏర్పాటుతో పరిసర గ్రామాల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి సమయం ఆదా అవుతుందని దళారుల బెడద లేకుండా రైతులకు మెరుగైన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించిన ఎంపీ డీకే అరుణ

ప్రశ్నించారు.సీఎం సొంత జిల్లాలోనే ఇటువంటి పరిస్థితులు ఉండటం బాధాకరమని,సంబంధిత శాఖలు స్పందించాలన్నారు.మార్కెట్ యార్డుల్లో ఉన్న మొక్కజొన్నను పూర్తిస్థాయిలో వెంటనే కొనుగోలు చేయాలని,రైతులు పెద్దఎత్తున పంటను తీసుకువచ్చినా కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మార్క్‌ఫెడ్ జీఎంతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.అలాగే మల్దకల్,గట్టు ప్రాంతాల్లో మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.
ప్రస్తుతం ఎకరాకు 25 క్వింటాళ్ల మేర మాత్రమే కొనుగోలు చేస్తున్నారని,మిగిలిన పంటను తిరిగి తీసుకెళ్లమంటున్నారని రైతులు వాపోతున్నారని తెలిపారు.జిల్లాలో సుమారు 2.70 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట పండగా,కనీస మద్దతు ధర రూ.2400 ఉన్నప్పటికీ రైతులు ఆలస్యాల కారణంగా క్వింటాల్‌కు రూ.700 నుంచి రూ.800 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పంట చేతికొచ్చే సమయం తెలిసినా కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించారని, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.ఇప్పటికే మార్కెట్ యార్డుకు వచ్చిన పంటను వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని సూచించారు.
మొక్కజొన్న కొనుగోలు చేసినప్పటికీ గోదాములకు తరలించకపోవడంతో రైతులు పంటకు కాపల కాస్తూ రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే ఉండాల్సి వస్తోందన్నారు. ఒక్కో రైతు 10 నుంచి 15 రోజుల పాటు అక్కడే ఉండడం వల్ల భారీ నష్టం జరుగుతోందని చెప్పారు.సంచుల కొరతతో రైతులు బయట అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని,అయితే వారికి పూర్తి మొత్తాన్ని చెల్లించకపోవడం వల్ల మరింత నష్టం జరుగుతోందని పేర్కొన్నారు.హమాలీలు,రవాణా వాహనాల కొరత వంటి సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని,గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.మార్కెట్ యార్డుల్లో కనీస త్రాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం విచారకరమని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోళ్ల ఆలస్యం లేకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకటరాములు,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి,బీజేపీ నాయకులు కృష్ణంరాజు,అమరవాయి మురళీధర్ రెడ్డి,రజక నరసింహ,రఘు గౌడ్,బెల్లం నరసింహ,మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోండి : ఎస్పీ జానకి

### – భూమి వివాదాలు నుంచి సైబర్ మోసాల వరకు సమస్యలపై సమగ్ర సమీక్ష

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో) ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్వయంగా స్వీకరించి పరిశీలించారు. సోమవారం పోలీస్ ప్రధాన కార్యాలయం ఛాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి దరఖాస్తును వివరంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా భూమి వివాదాలు, కుటుంబ సమస్యలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా పారదర్శకంగా విచారణ చేపట్టాలని, సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ఉత్తమ వేదికగా ఉపయోగపడుతుందని, ఎవరైనా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు. ఫిర్యాదులు సమర్పించిన ప్రతి వ్యక్తికి సరైన స్పందన ఇవ్వడం పోలీస్ శాఖ బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీసులపై విశ్వాసం పెరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని సమయపాలనతో పరిష్కరించాలని ఆదేశించారు.



## జనగణనలో స్వీయ నమోదు ను ప్రోత్సహించండి

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**
ఈరోజు నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ గారి ని పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను, నోటు పుస్తకాలను అందజేసి, సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాశాఖ వివరాలను అడగడంతో పాటు, ప్రస్తుతము నిర్వహిస్తున్న జనగణనలో ఇండ్ల గుర్తింపును ఉపాధ్యాయులు స్వీయ నమోదును చేసుకోవడంతోపాటు వారు నివసిస్తున్న ప్రాంతాలలో వారికి తెలిసిన అందరినీ స్వీయ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వీయ నమోదు పెరుగుదలకు పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో తప్పకుండా సహకరిస్తామని జిల్లా బాధ్యులు కలెక్టర్ గారికి తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని తాను అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వరలక్ష్మి సంతోష్ కుమార్, శశిరేఖ బాలాజీ,జిల్లా అధ్యక్షులు యాద్గిర్ జనార్దన్ రెడ్డి, నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్,దామరగిద్ద మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి,రమేషు, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, రాష్ట్ర బాధ్యులు కే శ్రీనివాస్,జిల్లా బాధ్యులు విశ్వనాథ్, అరవింద్,బాలాజీ, పి అర్ టి యు సభ్యులు వెంకటేశ్వర్లు ,రాజవేగం, వేదవతి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ఫ్రీ నంబర్స్ వాల్ పోస్టర్ విడుదల.

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**
మహిళాభివృద్ది మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా ప్రభుత్వ ఉచిత సహాయం కొరకు ఏర్పాటు చేయబడిన హెల్ప్ లైన్ నంబర్స్ కు సంబంధించిన వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ జి.ప్రియాంక విడుదల చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ఉచిత టోల్ ఫ్రీ నంబర్స్ ను విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, డి.పి.ఆర్.ఓ.రషీద్ ఏ.ఓ.శ్రీధర్,జిల్లా అధికారులు,జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సిములు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

ఇప్పటికే 80 కేంద్రాలు ప్రారంభమయ్యాయని అధికారులు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వరి ధాన్యాన్ని శుభ్రపరచి, నిర్ణీత తేమ శాతం మేరకు నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించి సీరియల్ ప్రకారం టోకెన్లు జారీ చేయాలని, ఏఈఓలు నిర్ధారించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్నే కొనుగోలు చేయాలని ఆదేశించారు. రవాణా కోసం లారీ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకే తరలించాలన్నారు.
కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత లేకుండా ఏర్పాట్లు చేయాలని, వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతులకు టార్పాలిన్ కవర్లు అందజేసి ధాన్యం పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో రెవెన్యూ కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, డీఎం రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్

రెండో అంతస్తులో పలు వార్డులను పరిశీలించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులు, వారి బంధువులతో మాట్లాడి ఆస్పత్రి లో అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. రోగుల బంధువులు కొందరు ఆస్పత్రిలో తాగునీటి సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఆస్పత్రికి ఆర్వో ప్లాంట్ లేదా అని ఆర్ ఎం వో శ్రీనివాసులును ప్రశ్నించారు. ఇంతకు ముందు ఒక బోరు వేస్తే నీళ్ళు పడలేదని, ప్లాంటు కూడా లేదని ఆయన కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రి సమావేశ మందిరంలో అర్ ఎం వో లు, అన్ని విభాగాల హెచ్. ఓ డీ లు, వైద్యులతో సమీక్ష జరిపారు. ఆస్పత్రి క్యాడర్ స్ట్రెంత్, అన్ని విభాగాలలో రోజుకు ఎంత మంది అవుట్ పేషెంట్స్ వస్తారని, అవసరమైన వైద్య పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, టీబీ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా లేదా అని ప్రశ్నించగా అన్ని రకాల పరీక్షలు చేస్తున్నామని ఆయా విభాగాల హెచ్. వో.డీ.లు జవాబిచ్చారు. డయాలసిస్ సేవల గురించి కలెక్టర్ ఆరా తీయగా పాత చిల్డ్రన్ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ కొనసాగుతోందని అర్ ఎం వో తెలిపారు. మెడికల్ కళాశాల లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా మొదటి, రెండో సంవత్సరం కలిపి మొత్తం వంద మంది విద్యార్థులు ఉన్నారని, నర్సింగ్ కళాశాల కూడా కొనసాగుతోందని అర్.ఎం.వో శ్రీనివాస్ వివరించారు. ఆస్పత్రి నిర్వహణ, ఇతర వసతి సదుపాయాలు, సమస్యలపై కలెక్టర్ చర్చించారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సూచించారు. రాజనగరం 12వ వార్డు, గోపాల్పేట మండల కేంద్రం, తాడిపత్రి, పోల్క పహాడ్ గ్రామాలు, రేవల్లి మండల కేంద్రాలలో మహిళా సమైక్య, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులు సేదతీరేందుకు తగిన నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలు చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, అధికారులు, మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జడ్చర్లలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన పార్టీ**

**- వార్డుల వారీగా జెండా ఆవిష్కరణలు**



జడ్చర్ల టౌన్ , ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి వార్డులో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వార్డ్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.పార్టీ స్థాపన నుంచి ప్రజలకు అందించిన సేవలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్మరించుకుంటూ నాయకులు ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ వేడుకలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, రాబోయే కార్యక్రమాలకు మరింత బలంగా ముందుకు సాగాలని సంకల్పం వ్యక్తం చేశారు. జడ్చర్లలో నిర్వహించిన ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# మహిళలు--బాలల భద్రతపై భరోసా కేంద్రం అవగాహన కార్యక్రమాలు

**- షాపింగ్ మాల్స్‌లో విస్తృత ప్రచారం**

**వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య సూచనలు**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో మహిళలు, బాలల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాలు సిఎంఆర్ షాపింగ్ మాల్, చెన్నై షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లలో నిర్వహించగా, లింగ సమానత్వం, మహిళల భద్రత, వేధింపుల నివారణ, పిల్లల సమగ్ర పెంపకం, సోషల్ మీడియా ప్రభావం, సైబర్ నేరాలపై ప్రజలకు సమగ్రంగా వివరించారు. మహిళలు మరియు బాలబాలికలు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ శాఖ అందిస్తున్న సేవలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య పాల్గొని మహిళలు, పిల్లల భద్రతపై విశేషంగా మాట్లాడారు.




సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మహిళలు, బాలబాలికల రక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, భరోసా సబ్ ఇన్స్పెక్టర్ అరుణ, భరోసా సిబ్బంది పాల్గొన్నారు. షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తున్న సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం కట్టుబడి ఉండి, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

# అనాధ బాలల భద్రతపై పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం

## - "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్", డ్రగ్స్ ముప్పుపై విద్యార్థులకు మార్గదర్శనం



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏనుగొండలోని సన్నిధి అనాధ బాలల హోంలో బాలబాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి ముఖ్య అతిథిగా హాజరై బాలబాలికలకు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" అంశాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. తమ వ్యక్తిగత భద్రత కోసం పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి అలవాట్లు ఎలా ఏర్పడతాయి, యువతపై వాటి ప్రభావం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా నమ్మకమైన వ్యక్తులు లేదా పోలీసులను సంప్రదించాలని పిల్లలకు సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, సన్నిధి అనాధ బాలల హోం ఇన్‌చార్జి, మహబూబ్‌నగర్ రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు శాఖ తరపున ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని

# వాసవి మాత జయంతికి అధికారిక గుర్తింపు

**-- సీఎం నిర్ణయానికి స్వాగతం : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**జడ్చర్లలో ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు**



**జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి )**

వాసవి మాత జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్వాగతించారు. ఈ నిర్ణయం సామాజిక ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, వాసవి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించి భక్తితో నమస్కరించారు. ఆలయానికి విచ్చేసిన మహిళలతో ఎమ్మెల్యే ముచ్చటిస్తూ, జడ్చర్ల ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాసవి మాత ఆశీస్సులతో ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, వచ్చే సంవత్సరం జయంతి వేడుకలను జడ్చర్లలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సీసీ కెమెరాలతో చాకచక్యంగా బ్యాగ్ గుర్తింపు

**-- ట్రాఫిక్ పోలీసుల తక్షణ స్పందన**

**- రూ.5,000 నగదు, పత్రాలతో సహా యజమానికి సురక్షితంగా అప్పగింత**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో) సీసీ కెమెరాల సహాయంతో వేగవంతంగా స్పందించిన మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు తప్పిపోయిన బ్యాగ్‌ను యజమానికి సురక్షితంగా అప్పగించి ప్రశంసలు అందుకున్నారు.

సోమవారం ఉదయం సీసీ కొండ మండలానికి చెందిన జి. రాజు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ పట్టణానికి వచ్చి ఎర్ర సత్యం చౌరస్తా వద్ద ఆటోలో ఎక్కి రాజేంద్రనగర్‌లో దిగిన అనంతరం తన బ్యాగ్‌ను ఆటోలో మరిచిపోయాడు. ఆ బ్యాగ్‌లో రూ.5,000 నగదు మరియు ఇతర విలువైన పత్రాలు ఉన్నాయి.ఈ విషయాన్ని ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయగానే వారు వెంటనే స్పందించి సీసీ కెమెరాల ద్వారా టీఆర్. పీఎస్ నం : 708 ఆటోను గుర్తించారు. అనంతరం డ్రైవర్ రాజు నాయక్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, బ్యాగ్‌ను అందులో ఉన్న నగదు, పత్రాలతో సహా యజమానికి సురక్షితంగా అప్పగించారు.వేగంగా స్పందించి బాధితునికి న్యాయం చేసిన ట్రాఫిక్ పోలీసులను జిల్లా ఎస్పీ జానకి అభినందించారు.



# గుడిగండ్లలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):**
సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమంలో మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు మొదలయ్యాయని, గుడిగండ్ల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ జెండాను ఎగరడవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సమక్షంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు,యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసు గుప్తా, రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు జుట్ల హన్మంతు,అవుసలి నరసింహులు,విష్ణువర్ధన్




రెడ్డి,కుమ్మరి భాస్కర్, ఏ.నరసింహ,డి.రవి వర్మ, కడప రమేష్, సి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకించండి

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**
అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి అధ్యక్షతన మే 11 12 13వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగు అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్ ) జాతీయ మొదటి మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి హాజరై మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా రైతాంగం ఉద్యమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం సుదీర్ఘ పోరాటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిన మళ్లీ కొత్త రూపంలో నూతన వ్యవసాయ మార్కెట్ విధానం, నూతన విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు, అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం లాంటి విధానాల వల్ల దేశ రైతాంగాన్ని మరింత కష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. రైతాంగానికి వ్యవసాయం ఒక గుదిబండలా మారిందన్నారు. వాణిజ్య ఒప్పందం వలన ఇబ్బడి ముబ్బడిగా విదేశీ ఆహార ధాన్యాలు, నూనె గింజలు ,పప్పు గింజలు అతి చౌకగా దిగుమతి అవడం మూలంగా దేశ రైతాంగం అధిక పెట్టుబడులు పెట్టి గిట్టుబాటు ధరలు




లేక తీవ్రమైన నష్టానికి గురవుతున్నారన్నారు. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో జరుగుతున్న రైతాంగ ఉద్యమాలలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ మహాసభలు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాన్ని సమక్షించుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ చేసుకొనుటకు మహాసభలు దోహదపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాలేశ్వర్ అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్ ) జిల్లా సహాయ కార్యదర్శి బి నారాయణ, ఏ రాములు, పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాములు, కార్యదర్శి ప్రశాంత్, హాజీ మలన్ తదితరులు పాల్గొన్నారు

## పిల్లల భద్రత--డ్రగ్స్ నిరోధంపై జిల్లా కలెక్టర్ శ్రీకారం

**- సర్టిఫికెట్లు పంపిణీ, క్రీడా బృందాల ఏర్పాటు**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ మరియు "సే నో టు డ్రగ్స్ వెల్ఫేర్ వీక్" కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు భాగంగా గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ మరియు సీసీ ఐ లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు కుల, ఆదాయం, ఆధార్, జనన సర్టిఫికెట్లు, బ్యాంక్ ఖాతాలు, అనాథ ధృవీకరణ పత్రాలు అందజేశారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు వారి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే సీసీ ఐ లో పిల్లల కోసం స్పోర్ట్స్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి, వారి శారీరక-మానసిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రత్నం, ఎక్సైజ్ ఏఎస్పీ నరసింహ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, వైస్ చైర్మన్ డా. శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.




## చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**
నేటి సమాజంలో ఎవరికి ఎవరు సహాయం కానీ పరిస్థితులు కావాల్సినవారికి కూడా సాయం చేయలేని రోజులు, ఒక పేదవాడికి ధనికుడు సాయం కాదు ప్రభుత్వాలు సాయం చేయని సంఘటన ఎన్నో ఉన్నాయి, ముఖ్యంగా ఆరోగ్యం కంటి చూపు లాంటి విషయాల మీద అవగాహన లేక చాలామంది చూపుకోల్పోవడం ప్రాణాలు పోగొట్టుకోవడం లాంటివి ఎన్నో సంఘటనలు సమాజంలో చూస్తుంటాం సమాజంలో, అలాంటి తరుణంలో సోమవారం నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల్ కొల్లూరు గ్రామంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఉచితంగా 50 నుండి 60 మంది దాకా కంటి వైద్య శిబిరం లో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హైటెక్నిషన్ సాయికుమారి భాను ప్రసాద్ కొల్లూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలి

**- కలెక్టర్ ఖుష్బూ గుప్తా**
**- మూడు రీచ్‌ల నుంచి సరఫరాకు అనుమతి**




**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో)**
జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. హన్వాడ మండల తహసీల్దార్ ప్రతిపాదనపై కమిటీ సభ్యులతో చర్చించిన అనంతరం, మునిమోక్షం, గుండ్యాల్, వేపూర్ ప్రాంతాల్లోని మూడు ఇసుక రీచ్‌ల నుంచి ఇందిరమ్మ ఇళ్లు మరియు ఇతర ప్రభుత్వ నిర్మాణ పనుల కోసం ఇసుక సరఫరాకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఎక్కడా నిలిచిపోకుండా, అవసరమైన ఇసుకను సమయానికి అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ, జెడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడి గోవిందరాజులు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలను స్వీకరించిన ఎమ్మార్వో మాధవి



**కొల్లాపూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**
కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపూర్ మండలం కొత్తగా వచ్చిన ఎమ్మార్వో మాధవి విధుల్లో చేరి. రిజిస్టర్ బుక్కులో సంతకం చేసి బాధ్యతలను తీసుకున్న ఎమ్మార్వో మాధవి. మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా నడుచుకుంటాను అని ప్రభుత్వం ప్రజలకు గ్రామాలలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మార్వో మాధవి వివరించారు. ప్రజలు రాజకీయ నాయకుడు ఆఫీసర్లు అందరూ సపోర్ట్ ఆదరించాలని అప్పుడే ప్రజల సమస్యలు తీరుతారని ఎమ్మార్వో మాధవి వివరించారు.

## గోవును జాతీయ జంతువు గా ప్రకటించాలి

**కొల్లాపూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రజావాణి భాగంలో సోమవారం రోజు ఎమ్మార్వో మాధవికి వినతి పత్రం సమర్పించిన బజరంగ్దళ్ నాయకులు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే గోమాత ను హిందువుల మనోభావాలను దెబ్బతీసే విదంగ కొందరు వ్యక్తులు వ్యవహరిస్తునారు గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించి,
గో ఆధారిత ఉత్పత్తులను పెంచాలని కోరుతున్నాం ప్రతి ఒక్కరు గోమాతకు గో హత్యలు కాకుండా కాపాడుదాం . ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వపరంగా గోశాలలు నిర్మించాలి ప్రభుత్వానికి విన్నపం చేస్తున్నాం గోమాతని దేశ జంతువు గా ప్రకటిచాని డిమాండ్. కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ భజరంగ్ దళ్ పురేందర్, గోసంరక్షణ సంయోజక్ గుగ్గిల మహేష్, బంటి , లక్షణ్, వికాస్, నరసింహ, భీష్మ, భైరవ్ , ధనుష్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**గండీడ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):**
గండీడ్ మండలం కప్లాపూర్ గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల బీజేపీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. గ్రామాభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందించడమే లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధుల నుండి 25 శాతం, ఎన్ ఆర్ బి జి ఎస్ 75 శాతం నిధులతో పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో ప్రజల సహకారం కూడా అవసరమని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. లక్ష్మా రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు ఏ. మొగులయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నర్సయ్య, మల్కయ్య, గిరిజన మోర్చా అధ్యక్షులు సంతోష్



నాయక్, బూత్ అధ్యక్షులు కృష్ణయ్య, సల్కర్‌పేట్ సర్పంచ్ హేమలత పవన్ కుమార్, జి. శ్రీనివాస్, గ్రామ బీజేపీ నాయకులు మల్లేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు గ్రామ అభివృద్ధికి నూతన దిశగా నిలుస్తుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి



**వడ్డేపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**
వెంకటరామ్ నగర్ గ్రామానికి చెందిన తెలుగు మహేష్ (35),వృత్తి రీత్యా వెల్డింగ్ పనులు చేసే వ్యక్తి,ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం,ఏప్రిల్ 26,2026న సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో హార్వెస్టర్‌కు వెల్డింగ్ పని చేస్తుండగా అతనికి ఎడమ కాలికి కరెంట్ షాక్ తగిలింది. ఘటనను గమనించిన కిషోర్,కురువ మద్దిలేటి, దుర్వా గిడ్డన్నలు వెంటనే మహేష్‌ను ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ కర్నూలు ఆసుపత్రిలో మహేష్ మృతి చెందాడు. ఈ ఘటనపై అతని భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

# ప్రజావాణికి 23 ఫిర్యాదులు

**-ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి**
**- జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక.**

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి. ఆమె హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను



ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 23 ఫిర్యాదులు వచ్చాయి.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంపీడీవోలు ఎంపీ ఓ లు



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లాకు నూతనంగా వచ్చిన గౌరవ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ని కలిసిన జిల్లా ఎంపీడీవోలు ఎంపిఓలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేయనది ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీఓ బాలాజీ మరియు ఎంపీడీవో సుదర్శన్ వెంకటేశ్వర్ రెడ్డి రామన్న వేణుగోపాల్ రెడ్డి రమేష్ శ్రీధర్ శ్రీనివాస్ రాఘవేందర్ మరియు వివిధ మండలాల ఎంపీలు ఎంపీడీవోలు పాల్గొన్నారు

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు - కలెక్టర్ ఖుష్బూ గుప్తా

## - సరఫరా పై నిరంతర పర్యవేక్షణ... కృతిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఇంధన సరఫరాపై సమీక్ష నిర్వహించారు. గత రెండు వారాలుగా జిల్లాలో పెట్రోల్, డీజిల్ స్టాక్, సరఫరా, నిల్వల పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, ప్రతి రోజు నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల రెండు వారాల్లో ఇంధన సరఫరా కొంత మేర పెరిగిందని ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు.
వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లకు, పౌర సరఫరాల శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో డిమాండ్‌కు అనుగుణంగా పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తున్నామని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్ కంపెనీల ప్రతినిధులు తెలిపారు. జిల్లాలో ఎవరైనా



కృతిమంగా కొరత సృష్టిస్తే అటువంటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, హెచ్‌పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ హర్షవర్ధన్, ఐఓసీఎల్ సేల్స్ ఆఫీసర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ తో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల భేటీ

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**
నారాయణపేట జిల్లా నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి తో సోమవారం ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. జిల్లా డీఎంఏసీ సభ్యులు అదనపు కలెక్టర్ కు పూల మొక్క ఇచ్చి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. త్వరలోనే జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ రషీద్ డీఎంఏసీ సభ్యులు భీంసేన్ రావు, శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ పాల్గొన్నారు.



# అకాల వర్షం వల్ల పిడుగు పడి గోమాత మృతి

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా మండలంలోని బండ గుండ గ్రామంలో అకాల వర్షానికి పిడుగు పడి జబ్బని దస్తప్ప అనే రైతు యొక్క పొలంలో పశుగ్రాసం మేతకు మేస్తున్న సమయంలో ఉరుములు మెరుపులతో పిడుగు పడటం వల్ల గోమాత చనిపోవడం జరిగింది దస్తప్ప తన ఆవు చనిపోయిన దుఃఖంలో బాధతో అల్లారుముద్దుగా పెంచుకున్న ఇంటి మహాలక్ష్మిని కోల్పోవడం ఇంటి కుటుంబమంతా బాధపడుతుంది గ్రామంలో రైతులందరూ విషాదమైన వార్త విని అందరు దుఃఖసాగరంలో పోవడం జరిగింది కావున భారతీయ కిసాన్ సన్ నారాయణపేట జిల్లా శాఖ తరపున ఆ కుటుంబాన్ని విపత్తు సంభవించిన సందర్భంగా ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నది ఇట్టి విషయాన్ని అపిరెడ్డి పల్లె నరసింహ మానవ సాయంతో సమాచారం అందించడం జరిగింది భారతీయ కిసాన్ సన్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెనుకోబా ఈరోజే పిడ్డంపల్లి గ్రామంలో కూడా పిడుగుపాటుకు రెండు కోడలు చనిపోయిన సందర్భంగా నారాయణపేట దామరగిద్ద తాసిల్దార్లు దయచేసి ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా సహకరించగలరని కోరుతున్నాం



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:**
ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆదేశాల మేరకు
ఐజ పట్టనంలోని మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నివాసం నందు నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఐజ పట్టణానికి చెందిన
సరళ మద్దిలేటి: ?13,500/-
కర్రె మౌనిక: ?24,000/-
కుమ్మరి జయలక్ష్మి: ?28,000/-
ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కౌన్సిలర్లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి,కౌన్సిలర్ కృష్ణ,వెంకన్న గౌడ్, కో-ఆప్షన్ మెంబర్



మౌలా,అంజి,అశ్వ పెద్దయ్య,లెనిన్ బాబు,గాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఘనంగా ఆవిర్భవ దినోత్సవం

### జెండా ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సి. మల్లేష్ గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**
నేడు కోటకొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన గ్రామ అధ్యక్షులు సి. మల్లేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రావడానికి తెలంగాణలో ముఖ్యపాత్ర పోషించిన కేసీఆర్ గారి ఆలోచన విధానంతో ప్రాణానికి పురుడు పోసుకున్నట్టుగా నేడు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసమే పుట్టిన పార్టీ బిఆర్ఎస్ . నీళ్లు నిధులు నియామకాలు అనే లక్ష్యంతో నాటి నుండి నేటి వరకు ఉద్యమ కార్యచరణ కొనసాగుతూనే ఉన్నది కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ అన్నవాళ్ళు లేకుండా కేసీఆర్ తెలంగాణ రూపురేఖలు లేకుండా చేయాలని ప్రయత్నాలు కొనసాగిస్తున్నది అన్నారు. మళ్లీ వెనకబడ్డ తెలంగాణగా నేడు నెట్టివేయబడుతున్నది మళ్లీ ఆనాడు బిఆర్ఎస్ పార్టీ ఏదైతే కలలుగని కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన తెలంగాణను ఎనిక్కినట్టేసే పరిస్థితి నేటి కాంగ్రెస్ పాలకులు చేస్తున్నారు కాబట్టి వీటికి వ్యతిరేకంగా పోరాడి మళ్ళీ తెలంగాణ ఆత్మగౌరాన్ని నిలబెట్టే ప్రయత్నం



రావాలంటే కెసిఆర్ ను బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని అన్నారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ ఈ కార్యక్రమంలో కోటకొండ గ్రామ కార్యకర్తలు చందులాల్, నారాయణరావు, బాలప్ప, అంజి, మల్లప్ప ,శివ, అజీమ్, సత్యప్ప భగవంతు, రాజు, కరుణాకర్, జమలప్ప సాయిలు, శేఖర్, సూరి, వెంకటప్ప, బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నారాయణపేట లో ఎరువుల దుకాణాల ఒకరోజు బంద్ సంపూర్ణం

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**
ఎరువుల దుకాణాల డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు నారాయణపేట పట్టణంలో ఎరువుల డీలర్లు సోమవారం నాడు సంపూర్ణ బందు పాటించి దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా నారాయణపేట పట్టణ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ , సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవేందర్ గుప్తా మాట్లాడుతూ ఎరువుల బస్తాలు దూర ప్రాంతం రైల్వే స్టేషన్ ల నుండి తెచ్చుకోవడం వల్ల ట్రాన్స్ పోర్ట్ చార్జిలు డీలర్లకు భారంగా మారిందని ఆయన అన్నారు. ట్రాన్స్ పోర్ట్ ఖర్చుల వలన ఎరువులు ఎమ్మార్పీ దరకు అమ్మితే నష్టాలు వస్తున్నాయని చెప్పారు. కాబట్టి దుకాణాల వద్దకు ప్రభుత్వం ఎరువుల బస్తాలను సరఫరా చేయాలని (ఎఫ్ ఒ ఎల్ ) డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎరువుల కంపెనీలు లింక్ ఉత్పత్తులను సరఫరా చేయటం వల్ల అవి అమ్ముడుగాక పోవడం వల్ల స్టాక్ పెరిగి డీలర్లు ఐదు నుంచి పది లక్షల వరకు నష్టపోతున్నారని తెలిపారు. కాబట్టి ఎరువులను దుకాణల వద్ద డెలివరీ చేయాలని అలాగే ఈ లింకు ఉత్పత్తుల్ని బంద్ చేయాలని వారు



డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బందుకు సహకరించిన రైతులకు, దుకాణ యజమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్య దర్శి మల్కడ్ గంగాధర్, కోశాధికారి పరుశురాం రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**-- మహమ్మదాబాద్‌లో విషాద ఘటన**
**-రోడ్డుపక్క ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి**

మహమ్మదాబాద్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ మండల కేంద్ర పరిధిలో సోమవారం మధ్యాహ్నం విషాదకర ఘటన చోటుచేసుకుంది. అన్నారెడ్డి పల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డుపక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం మేరకు, సుమారు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకోవడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. మృతుడు గులాబీ రంగు చొక్కా, ముదురు రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై మహమ్మదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గండీడ్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**
ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పరి గోపాల్, గొల్ల చంద్రయ్య, రాజేశ్వర్ రెడ్డి, మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమం, పేదల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ పాత్ర కీలకమని తెలిపారు.అలాగే భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గోపల్‌దిన్నెలో గడ్డివాములు దగ్ధం

### -గడ్డివాములను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:**
పశువుల కోసం గడ్డిని పోగు చేసుకున్న రైతు అయితే అది ఎక్కువ రోజులు కూడా నిల్వ ఉండలేదు సోమవారం రోజు మధ్యాహ్నం అగ్నికి ఆహుతైంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపల్‌దిన్నె గ్రామానికి చెందిన బోయ రంగస్వామి నాలుగు రోజుల క్రితం వారి దొడ్డి స్థలంలో 8 ట్రాక్టర్ల గడ్డి వాములు వేసుకున్నారు. అయితే 27 వ తేదిన సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు రావడంతో గ్రామస్తుల అక్కడ వెళ్లి చూడగా గడ్డివాములు కాలిపోవడంతో గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేయగా అది గ్రామస్తులకు సాధ్యం కాలేదు. అయితే అగ్నిమాపకానికి సమాచారం ఇవ్వగా అట్టి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకునే లోపు రూ.1.30 లక్షల విలువైన గడ్డి వాములు కాలి బూడిదయ్యాయి. గడ్డివాములు పూర్తిగా కాలిపోవడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు బాధిత రైతును ప్రభుత్వపరంగా ఆదుకోవాలని.గడ్డివాములకు నిప్పంటిచిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## పిడుగుపాటుకు రెండు కోడెల మృతి

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**



నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం పిడంపల్లి గ్రామం నందు పిడుగుపాటుకు రెండు కోడెల మృతి పిడంపల్లి గ్రామ రైతు కావలి బిచ్చన్నకు చెందిన రెండు కమ్మ కోడలు పిడుగుపాటుకు చనిపోవడం జరిగిన సందర్భంగా రైతుకు రామారమే లక్ష నలభై వేల రూపాయల కోడెలు విపత్తుకు గురై నష్టపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని గ్రామంలో ఉన్న రైతులందరూ భూమి గుడి బాధతో రైతును ఓదార్చడం జరిగింది ఇట్టి విషయము గ్రామ కార్యదర్శికి సర్పంచుకు మరియు తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది కావున రైతు కుటుంబాన్ని ఆదుకొని రైతుకు నష్టపరిహారం అందించవలసిందిగా భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా విద్యుత్ ప్రముఖ మహిపాల్ కావలి కోరడం జరుగుతుంది

# ప్రతి గింజ కొనుగోలు చేస్తాం..రైతు సమస్యలపై రాజీ లేదు

## - దళారులను నమ్మొద్దు.. ప్రభుత్వ కేంద్రాలకే రావాలి: డా. జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రైతు సమస్యలపై రాజీ లేదనీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మార్కెట్ యార్డ్‌లో మెప్మా (మహిళా సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. గతంలో రైతులను వరి సాగు చేయొద్దని భయపెట్టినా, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మాత్రం రైతులను వరి సాగుకు ప్రోత్సహిస్తోందని అన్నారు. రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కొనుగోలు కేంద్రాల్లో కటింగుల పేరిట రైతులను దోపిడీ చేశారని విమర్శించారు. రైతు సమస్యల విషయంలో ప్రజా ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేసిన ఆయన, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ అధికారులు, వనపర్తి జిల్లా ఏఐపీసీ అధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## బీజేపీ నేత ఎస్.రామచంద్రారెడ్డి

వడ్డేపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రవీంద్ర హైస్కూల్ సమీపంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ,మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.రైతుల సమస్యలపై ప్రభుత్వానికి ముందుచూపు,అవగాహన లేకపోవడం బాధాకరమని,రాష్ట్ర ప్రభుత్వం రైతుల గురించి ఆలోచిస్తున్నదా అనే సందేహం కలుగుతోందని విమర్శించారు.సీఎం సొంత జిల్లాలోనే ఇటువంటి పరిస్థితులు నెలకొంటే ప్రభుత్వం, సంబంధిత శాఖలు ఏమి చేస్తున్నాయో ప్రశ్నించారు.మార్కెట్ యార్డుల్లో ఉన్న మొక్కజొన్నను పూర్తిస్థాయిలో వెంటనే కొనుగోలు చేయాలని,జిల్లాలో మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఎకరాకు 25 క్వింటాళ్ల మేర మాత్రమే కొనుగోలు చేస్తున్నారని,మిగిలిన పంటను కూడా కొనుగోలు చేయాలని కోరారు.జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 2.70 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట పండిందని,మార్కెట్‌లో ధర రూ.2400 ఉండాల్సి ఉండగా రైతులు ఆలస్యం వల్ల క్వింటాల్‌కు రూ.700 నుంచి రూ.800 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పంట చేతికొచ్చే సమయం తెలిసినా కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించారని,అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.ఇప్పటికే మార్కెట్ యార్డుకు వచ్చిన మొక్కజొన్నను ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని కోరారు.అలాగే మార్కెట్ యార్డుల్లో రైతులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం విచారకరమని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి,మధుసూదన్ గౌడ్,సీనియర్ నాయకులు తిమ్మాజిపల్లె నరసింహ,వడ్డేపల్లి,అయిజ,మానపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ,గోపాలకృష్ణ,మురళీకృష్ణ,నాయకులు తూముకుంట అంజి,లక్ష్మణ్ గౌడ్,గోంగళ్ల తిప్పన్న,కొత్తింటి ఆంజనేయులు,రైతులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పల్లె దవాఖాన ప్రారంభం

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ఇంటి వద్దకే అందించే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తుందని చైర్మన్ తెలిపారు.

అనంతరం మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే వైద్యం: సుదూర ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ( పి హెచ్ సి) వెళ్లే అవసరం లేకుండా, గ్రామ సబ్-సెంటర్ల స్థాయిలోనే ( ఎం బి బి ఎస్) వైద్యుడితో చికిత్స అందుబాటులోకి వచ్చింది.

ఉచిత సేవలు ఉ మందులు: పల్లె దవాఖానాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు, 134 రకాల మందులు,

సమయ పాలన (24/7): ప్రతి 5 వేల జనాభాకు ఒక డాక్టర్ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో, గ్రామీణ ప్రజలకు అవసరమైన సమయంలో వైద్యం అందించేందుకు ఇవి పనిచేస్తాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరసింహ రెడ్డి,ఎంపీడీఓ దనుంజయ గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజా రఘుపతి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీన్గరి రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యా సాగర్ గౌడ్,సత్యపాల్ రెడ్డి,ఎమ్మెల్యే గారి పి ఎ మాధవ రెడ్డి,వైద్యాధికారి శరత్,ఆనంద్,సుధాకర్ రెడ్డి, బూర్గుపల్లి సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,రాంపూర్ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,మల్కాపూర్ సర్పంచ్ రవి యాదవ్,అబంగాపూర్ సర్పంచ్ వంశీ, పిట్ల శేఖర్,ఉప సర్పంచ్ తిరుపతయ్య గౌడ్,ఉప సర్పంచ్ తిరుపతయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, గ్రామస్తులు నారాయణ,సత్యయ్య,కేశవులు,కొండన్న,తదితరులు పాల్గొన్నారు....

# గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ-సమస్యల పరిష్కారానికి చర్యలు:ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం,ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం తమ ముఖ్య లక్ష్యమని చెప్పారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులను శ్రద్ధగా స్వీకరించాలని సూచించారు.అవసరమైతే క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.అలాగే గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి,వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. సోమవారం స్వీకరించిన ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించినవి 6,గొడవలకు సంబంధించినవి 2,డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం పై 2,భార్యాభర్తల వివాదాలకు సంబంధించినవి 2,ఇతర అంశాలకు సంబంధించినది 1 ఫిర్యాదు నమోదయ్యాయి.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయడం వల్ల వాటిని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు.



# గట్టు మండలంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

గట్టు ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):
గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 26వ, ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష వంటిది.కేసీఆర్ నాయకత్వంలో పార్టీ విజయవంతంగా 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఈ శుభ సందర్భంలో పార్టీ కార్యకర్తలు,వారి కుటుంబ సభ్యులు,ప్రజలందరికీ సిల్వర్ జూబ్లీ శుభాకాంక్షలు,"అని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ పుట్టుక వల్లే దశాబ్దాలుగా ఉన్న తెలంగాణ కల సాకారమైందని,రాష్ట్ర ప్రజలు ఆత్మగౌరవంతో స్వయం పాలనలో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.
"కేసీఆర్ లేకపోతే బిఆర్ఎస్ పార్టీ లేదు.బిఆర్ఎస్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదు. రాష్ట్ర ఏర్పాటుతో పాటు 33 జిల్లాల పరిపాలన కూడా ఆయన కృషి ఫలితమే,"అని ఆమె అన్నారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని,ఉద్యమ చైతన్యాన్ని మళ్లీ రగిల్చిందని చెప్పారు.తెలంగాణ సాధన కోసం కోట్లాది ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని విజయవంతం చేసిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.అలాగే రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ,వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాకి దేవిద్,తిమ్మప్ప,ఎస్. రాము నాయుడు,బాసు గోపాల్,వెంకటేష్ నాయుడు, టీఆర్ఎస్ వెంకటేష్,రాజు నాయుడు,శ్రీరాములు, లక్ష్మారెడ్డి,అంతపల్లి అంజి,రోలి కృష్ణ తదితరులు,అలాగే పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదు

## జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక .

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)

సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మిషన్ వాత్సల్య (పథకం) కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...చిన్న చిన్న కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళు దేశంలో అత్యున్నత పదవులు పొందారని, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కష్టపడి చదివితే మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. సంకల్పం తీసుకున్నాక ఏ రోజు ఏం చేయాలనే ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. చదువును అశ్రద్ధ చేయవద్దని తెలిపారు. బాల సదనం ,చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ విద్యార్థులతో మాట్లాడి భవిష్యత్తులో ఎవరెవరు ఏం అవుతారని అడిగి తెలుసుకున్నారు.

చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లో ఉంటూ 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత యువతకు మద్దతు గా ఆఫ్టర్ కేర్ పునరావాసం లో ముఖ్యమైన సహాయక రంగాలైన చదువు కొనసాగించడానికి సహాయం, నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ, ఉద్యోగం పొందేందుకు సహాయం, తాత్కాలిక నివాసం, మానసిక కౌన్సిలింగ్, మార్గదర్శకత్వంతో పాటు యువత స్వతంత్రంగా జీవించేందుకు సహాయం చేయు అంశాల గురించి జిల్లా కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. అనంతరం



అనాథ పిల్లలకు డీ సీ పీ యూ స్టాఫ్ సహాయంతో తీసుకువచ్చిన జనన ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ , కుల ధృవీకరణ, బ్యాంకు ఖాతా పత్రాలను,చిల్డ్రన్ హోమ్ పిల్లలకు హెల్త్ ఇన్సూరెన్స్ (ఏ బి హెచ్) కార్డ్స్ ని కలెక్టర్ ప్రియాంక పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/ డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి కరిష్మా,చైల్డ్ వెల్ఫేర్ అధికారి నర్సిములు, డీ సీ పీ యూ, చైల్డ్ హెల్ప్ లైన్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ లేఔట్ పై.. లోకాయుక్త కోర్టులో ఫిర్యాదు..?

**-- లోకాయుక్త నుంచి అక్రమ దారులకు నోటీసులు..!**

**--- ఈనెల 28న లోకాయుక్త కోర్టు విచారణ జరుపనట్టు సమాచారం**

**--- 293 సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం 293 సర్వే లో అదే విధంగా బల్మూరు మండలం పోలిశెట్టి పల్లి గ్రామం సర్వేలోని...57 లో ఉన్న మొత్తం ఆరు ఎకరాల ఒక గుంట భూమిని సరిహద్దు రాళ్ళను అక్రమంగా తొలగించి, అక్రమ వెంచర్లు చేస్తున్నారని పట్టణంలో సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్న విషయం విధితమే... ఇదిలా ఉండగా పట్టణంలోని భూములను అక్రమంగా కబ్జాలు చేస్తూ, వెంచర్లు నిర్వహిస్తున్నారని అచ్చంపేట వల్పట్ల కాలనీకి చెందిన జిలకర బాలేశ్వరయ్య ఈ అంశంపై లోకాయుక్త కోర్టుకు ఆశ్రయించారు. ఈ అంశంపై లోకయుక్త కోర్టుకి జిలకర బాలేశ్వరయ్య కొంతమంది ఉద్యోగులు మరియు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు... సంబంధిత జిల్లాస్థాయి ఉన్నత అధికారులను లోపర్చుకొని కొంత మంది పేర్లమీద మార్పిడి చేసుకున్నారని పట్టణంలోని ఈద్గా సమీపంలో నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి పై శ్రీ హర్ష ఎన్ క్లోవేస్ రేరా పేరిట వెంచర్లు చేశారని లోక్తాయుక్తలు ఫిర్యాదు చేశారు. ఈ అక్రమణా వెంచర్ పై లోక్తాయుక్త కోర్టు విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై నోటీసులు జారీ చేసినట్లు విశ్వాస నియమైనా సమాచారం. ఈ విచారణ కేసు ఈనెల 28వ తేదీన విచారిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమాచారం ఇవ్వడం జరిగింది అని జిలకర బాలేశ్వరయ్య పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ అచ్చంపేట పట్టణంలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల వెలుస్తున్న... పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజల నుంచి సద్విమర్శలు అనేకంగా ఉన్నాయి. ఇలాంటి ఆరోపణలు ఉన్న వెంచర్లపై.. ప్రజలు ప్లాట్లు కొంటె..? బాధ్యత ఎవరు వహిస్తారు? పట్టణ ప్రజల్లో చర్చ మొదలైంది..!

# మల్దకల్ మండలంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

మల్దకల్ ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):స్వరాష్ట్ర సాధన కోసం పుట్టిన జెండాగా,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రతీకగా,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనంగా నిలిచిన గులాబీ జెండా ఆవిర్భావానికి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మల్దకల్ మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బాస్ హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించగా,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు డి.శేఖర్ నాయుడు గులాబీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా డి.శేఖర్ నాయుడు మాట్లాడుతూ,"బిఆర్ఎస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన మలిదశ ఉద్యమం కోట్లాది ప్రజల ఆశయాలను నెరవేర్చి ప్రత్యేక రాష్ట్ర సాధనకు దారితీసింది. ఉద్యమ కాలం నుంచి నేటి వరకు పార్టీ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోంది,"అని అన్నారు.అలాగే,"కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. సంక్షేమం,అభివృద్ధిని సమన్వయంగా ముందుకు నడిపించిన ఘనత ఆయనదే.పార్టీ ఆవిర్భావ లక్ష్యం స్వయం పాలనలో తెలంగాణను అగ్రగామిగా నిలపడం,"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని,పార్టీ బలోపేతానికి పునరంకితం కావాలని,కేసీఆర్ నాయకత్వంలో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సంకల్పించారు.



# రాజకీయ ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు:




**--మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ధ్వజం**

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలపై మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేస్తున్న విమర్శలు అర్థరహితమని,కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఆయన రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ?వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదన్నారు.

జిల్లాలో కేవలం ఒకటి రెండు కేంద్రాలే ప్రారంభమయ్యాయని మాజీ ఎమ్మెల్యే అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని శివారెడ్డి విమర్శించారు. "రాజేందర్ రెడ్డి గారూ.. ఏసీ రూముల్లో కూర్చొని ఆరోపణలు చేయడం కాదు,ఒకసారి క్షేత్రస్థాయిలోకి వచ్చి చూడండి. జిల్లావ్యాప్తంగా ఐకేపీ (అయితే పి),మెప్మా (ఎం ఈ పి ఎం ఏ), ఎఫ్ పీఓ ( ఫార్మర్ ఫుడ్ ఆర్గనైజషన్ ) ద్వారా 160 కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగిందని,నారాయణపేట నియోజకవర్గంలో 75 వరి కొనుగోలు కేంద్రలలో వడ్లు కొనుగోలు ప్రారంభం అయిందన్నారు.కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి, అందుబాటులో లేకున్నా ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా,జిల్లా కలెక్టర్,సివిల్ సప్లై అధికారులు మరియు మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని,ఎక్కడా కూడా రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ, తాగునీరు వంటి అన్ని వసతులు కల్పించామని తెలిపారు.కేవలం 1,2 కేంద్రాల్లో సాంకేతిక సమస్య వల్ల చిన్న జాప్యం జరిగితే,దాన్నే పట్టుకుని జిల్లా అంతా కేంద్రాలు లేవని అబద్ధాలు చెప్పడం మాజీ ఎమ్మెల్యే స్థాయికి తగదు" అని మండిపడ్డారు.

గత బిఆర్ఎస్ పాలనలో రైతులు గన్నీ బ్యాగుల కోసం,లారీల కోసం రోడ్లపై పడిగాపులు కాసిన రోజులను మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మర్చిపోయారా..?అని ఆయన ప్రశ్నించారు.ఇకనైనా మాజీ ఎమ్మెల్యే తన తీరు మార్చుకుని,అభివృద్ధికి సహకరించాలని, అనవసరపు ఆందోళనలు సృష్టించి రైతులను భయభ్రాంతులకు గురిచేయవద్దని హెచ్చరించారు.

?రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం:

రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం గ్రేడ్-ఏ రకానికి 2,389 రూపాయలు, సాధారణ రకానికి 2,360 రూపాయల మద్దతు ధరతో పాటు, సన్న రకాలకు 500 రూపాయల అదనపు బోనస్ ఇస్తోందని గుర్తు చేశారు. ఈ ప్రయోజనాలను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళారుల మాటలు నమ్మి, ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకే ధాన్యం అమ్మి నష్టపోవద్దని రైతులకు మార్కెట్ చైర్మన్ శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని కోరారు.?ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ. శరణప్ప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం,జిల్లా నాయకులు పళ్ళ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనండి

వనపర్తి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): జనగణన 2027 ప్రక్రియలో భాగంగా సోమవారం నుంచి సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నివాసంలో మొబైల్ ద్వారా స్వీయ ఎన్యూమరేషన్ చేసి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో పాల్గొని వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. మే 11 నుంచి ఇంటింటికి వెళ్లే ఎన్యూమరేటర్లకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా వచ్చిన ఐడీ నంబర్‌ను తెలియజేస్తే, సంబంధిత వివరాలు జనగణన 2027లో నమోదు అవుతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



# పోడు భూముల సాగు చేస్తున్న గిరిజలకు పట్టా ఇవ్వాలని కోరుతూ ఆర్డిఓ కార్యాలయం ముందు గిరిజనులు ధర్నా

**కొల్లాపూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

గిరిజన రైతులకు పట్టా ఇచ్చే వరకు పోరాటాన్ని కొనసాగించండి

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం బాల్య నాయక్

పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు పట్టా ఇవ్వాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో. కొల్లాపూర్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ముందు గిరిజనులు తరలివచ్చి ర్యాలీగా వచ్చి ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు, గిరిజనులు తరతరాలు నుండి సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనులు నినాదాలు చేశారు అనంతరం ఆర్డిఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం బాల్యానాయక్ నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. కొల్లాపూర్ పెద్దకొత్తపల్లి మండలంలో సంబంధించిన పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు నేటికీ పట్టాలు ఇవ్వలేదని వారు అన్నారు రెండు మండలాల్లో 1200 ఎకరాలు గిరిజనులు సాగు చేస్తున్న భూములకు నేటికీ పట్టా ఇవ్వలేదని వారు విమర్శించారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజనులకు సాగు చేస్తున్న భూములకు 10 ఎకరాల భూమి పట్టా ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాన్ని పక్కన పెట్టి తమ ఇష్టారాజ్యంగా ప్రభుత్వాలు వివరిస్తుందని, వారు విమర్శించారు 70 సంవత్సరాల నుండి గిరిజనులు సాగు చేస్తున్నప్పటికీ వారికి పట్టాలు ఇవ్వలేదని వారు విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు ప్రజాప్రతినిధులు పట్టాలు ఇవ్వాల్సిన అధికారులు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని




వారు విమర్శించారు. గిరిజనులకు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వకపోతే దశల వారి పోరాటాన్ని ఉద్రికత చేస్తామని వారు హెచ్చరించారు సంబంధిత జిల్లా కలెక్టర్. ఆర్డిఓ భూమి దగ్గరికి వెళ్లి భూమిని పరిశీలించి సాగు చేస్తున్న గిరిజనులకు గుర్తించి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం కొల్లాపూర్ మండల అధ్యక్షులు శ్రీను నాయక్ మండల కార్యదర్శి తిరుపతి నాయక్ గిరిజన సంఘం నాయకులు డి వెంకట్ కే.శక్రు ఎం తార సింగ్ కే లక్ష్మణ్ డి లక్ష్మణ్ సురేష్ హరియ నాయక్ మహిళలు శారద బుజ్జమ్మ నాగోజి సాలమ్మ తదితర గిరిజనులు పాల్గొన్నారు, అనంతరం సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్ కి గిరిజన సంఘం నాయకులు అందజేశారు.

# ఐజ లో 26వ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


### -తెలంగాణ జాతిపిత ప్రో. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండావిస్కరణ

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 27:

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి , అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ న్ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఐజ పట్టణా ధ్యక్షుడు మాస్టర్ మధు కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు ఉద్యమకారులు,పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు,అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక. ఆనాడు మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒంటిచేత్తో ప్రారంభించిన ఈ ' మలిదశఉద్యమం' కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టింది. ఉద్యమ కాలం నుండి నేటి వరకు పార్టీ ప్రస్థానం అప్రతిహతం.

తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. సంక్షేమం అభివృద్ధిని జోడెద్దుల వలె నడిపించిన ఘనత కెసిఆర్



ది.పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న లక్ష్యం స్వయం పాలనలో తెలంగాణను అగ్రగామిగా నిలపడం. పార్టీ ఐజ పట్టణం అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న కొద్దిమందితో మొదలైన ఈ ప్రయాణం,నేడు 26 వసంతాలు పూర్తి చేసుకుంది.అడ్డంకులు ఎదురైనా,అవమానాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.మరో రెండేళ్లలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనీ తెలంగాణ మరల పునరాగమనం చెందుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి పునరంకితం కావాలని, కేసీఆర్ నాయకత్వంలో మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని సంకల్పించారు.

# ఘనంగా 26వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 27: సోమవారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ,గద్వాల నియోజకవర్గ ప్రజలకు పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారు ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు.అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి,కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసింది అని,కెసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైంది 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించింది.ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ నిలిచిపోయింది అని పేర్కొన్నారు.కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణను సాధించుకోవడంతో పాటు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలిపడం జరిగిందన్నారు.ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం ప్రజలే భవిష్యత్తు'బీఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బిఎస్ కేశవులు, నాగరదొడ్డి వెంకటరాములు, వెంకటేశ్వర రెడ్డి, జి.రాఘవేంద్ర రెడ్డి,చక్రధర్ రావు, కోటేష్,సూర్య గౌడ్,ఆతుకూరి రెహమాన్,పటేల్ జనార్ధన్ రెడ్డి,అల్లపాడు ప్రతాప్,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, దుబన్న,జగదీష్,గువ్వల గోపాల్,లత రామకృష్ణ,కమ్మరి సునీత రాము,నరసింహులు,మోహన్ యాదవ్,వెంకటేష్ నాయుడు,కురవ పల్లయ్య,గంజిపేట రాజు,శ్రీనివాస్ గౌడ్,శ్రీరాములు, రాముడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి, లక్ష్మారెడ్డి,డ్యామ్ శ్రీను,ముని,హరి ముదిరాజ్,సురేష్ గౌడ్,అబ్రహం, నరసింహులు,రాము,గోనుపాడు మాలిక్, అఫ్రోజ్,మహేష్,చిన్న రాముడు,వీరేశ్, ఆంజనేయులు,తిమ్మప్ప,రవి,వినయ్,భాస్కర్,అఖిల్,అర్జున్,రాజు,రాజేష్,ప్రవీ ణ్,వెంకటేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జెండా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ అదేవిధంగా పెంట్లవెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జెండాఆవిష్కరణ.తెలంగాణ రాష్ట్రతొలిముఖ్యమంత్రి మాజీ కలవకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి ముఖ్య అనుచరులు పార్టీ శ్రేయోభిలాషులు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.తదనంతరం అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులర్పించారు. కోట్లాది గొంతులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే అంతవరకు విశ్రమించకుండా ఉద్యమం చేపట్టిన గొప్ప పార్టీ గులాబీ జెండా. నాటి సీమాంధ్ర కుట్రలకు పాలకుల పనితీరుతో తెలంగాణ ప్రజలు హరిగోశపడుతున్న తీరును చూసి చలించిపోయిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధన తోనే తెలంగాణ ప్రజలు బాగుపడతారని భావించి బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం భద్రత ఉద్యోగాలు ఉపాధి మేలు నిధులు వంటి అంశాలపై రాజు లేని పోరాటం చేస్తూ తెలంగాణ జెండా అనేక ఉద్యమాలను ఎదుర్కొన్న ఘనత ఈ గులాబీ జెండాకు ఉందని పార్టీ నాయకులు వివరించారు. తెలంగాణ పార్టీ అంటే మహబూబ్నగర్లో జిల్లాలో పిల్లల మరి చెట్టు మాదిరిగా తెలంగాణ పార్టీ జెండా గులాబీ జెండా గుర్తు ఆ గుర్తు కింద పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఈరోజు పెద్ద పండుగ జరుపుకుంటున్న కార్యకర్తలకు నాయకులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభినందనలుపార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.కెసిఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు జీవనోపాధి కొరకు హైదరాబాదు ముంబై వలస పోతున్నారని కేసీఆర్ కలత చెంది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎనలేని కృషి చేశారని అదేవిధంగా 2001 ఏప్రిల్ 27వ తేదీ నాడు తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరుతో పార్టీని ఏర్పాటు చేయడం ఏర్పాటుచేసి నేను చనిపోయిన పరవాలేదు అనుకుని చావు నోట్లో తలపెట్టి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని పార్టీ ముఖ్య నాయకులు పేర్కొన్నారు. తను కలలుగన్న తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రం సాధించిన నాయకుడు కలవకుంట్ల చంద్రశేఖర రావు అని అతను పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న. సందర్భంగా ప్రతి పల్లె పల్లెలో గులాబీ జెండా ఆవిష్కరించాలని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈరోజు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపు నివ్వడం. కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు హర్షన్న అనుచరులు పార్టీ మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు కౌన్సిలర్లు, మండలాలకు సంబంధించిన గ్రామ సర్పంచులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

